మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## విద్యార్థి అంకితను సన్మానించిన సివిల్ జడ్జి



అంకితను సన్మానిస్తున్న జడ్జి లక్ష్మీశారద

**చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త:** మండల పరిధి మడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అంకితను మెదక్ జిల్లా సివిల్ జ్యూడిషియల్ జడ్జి లక్ష్మీశారద శనివారం సన్మానించారు. అంకిత వారణాసిలో జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మెదక్ పట్టణంలోని అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడా శాఖ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థి అంకితను సన్మానించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, అల్లి నరేష్ తెలిపారు.

## ఎల్‌ఆర్ఎస్ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**అమీన్‌పూర్, మార్చి 8 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ సూచనల మేరకు ఎల్‌ఆర్ఎస్ ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 31వ తేదీ వరకు ఉంటుందని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి పవన్ తెలిపారు. ఎల్‌ఆర్ఎస్ ఫీజులో 25 శాతం తగ్గింపు రాయితీతో దరఖాస్తులను స్వీకరిస్తున్నామని చెప్పారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వారు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనివారం 104 దరఖాస్తులకు ఫీజులు చెల్లించినట్టు తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో సాంప్రదించవలసిందిగా కోరారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి పవన్



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

## లోక్‌అదాలత్‌లో 14307 కేసులు పరిష్కారం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర

**సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 8, ప్రభాతవార్త :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో శనివారం సంగారెడ్డి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర తెలిపారు. రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో ఉన్న కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. లోక్‌అదాలత్‌లో 14307 కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జయంతి, జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సునీత రవీంద్రరెడ్డి, జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి పి.పి.కృష్ణార్జున్, రెండవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, సీనియర్ సివిల్ జడ్జి, రమేష్, జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అనిత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మార్చి 8, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ కుటుంబసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ దంపతులను అర్చకులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, దేవాలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సాగనీరు కోసం ఇరు మండలాల రైతుల మధ్య ఘర్షణ



ఘర్షణ పడుతున్న ఇరు మండలాల రైతులు

**నంగునూరు, మార్చి 8 ప్రభాతవార్త :** సాగునీటి వివాదంతో ఆరు మండలాల రైతులకు మధ్య శనివారం వాగ్వాదం చోటుచేసుకుంది. నంగునూర్ మండల శివారులోని కమలాయపల్లి ఫీడర్ ఛానల్‌వద్ద ఇరిగేషన్ అధికారులు తాత్కాలిక జీవోతో రంగనాయకసాగర్ కుడి కాలువ ఎల్‌డి- 10కు గండి కొడుతేన్నారనే సమాచారంతో నంగు నూర్ మండల రైతులతో కలిసి బిఆర్ఎస్ నాయ కులు అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరు మండలాల రైతులకు సాగునీరు కోసం గొడవ తీవ్రం కావడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. అదేసమయంలో ఇరిగేషన్ ఏఈ రాజు, చేర్యాల హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ సంఘటనస్థలానికి చేరుకొని ఇరు మండలాల రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కాగా కేవలం కమలాయపల్లి గ్రామానికి మాత్రమే సాగునీరు మళ్లించాలని మిగతా నాలుగు గ్రామాలకు సాగునీటిని మళ్లించేది లేదని అధికారులతో నంగునూర్ రైతులు తేల్చి చెప్పగా ఇరిగేషన్ ఏఈ రాజు వారికి హామీఇచ్చారు. దీంతో గొడవ సద్దుమణిగింది. ఈ సందర్బంగా నంగునూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు జాప శ్రీకాంత్‌రెడ్డి, కోల రమేష్‌గౌడ్, లింగంగౌడ్ మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ నేతృత్వంలో ఏర్పడిన కాళే శ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం అయిన రంగనాయక సాగర్ కాల్వ ద్వారా నంగునూర్ మండలంలోని 11 గ్రామాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ఎడ్‌డి- 10 కాలువను నిర్మించారని తెలిపారు. భువనగిరి ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవల సందర్శించి ఎల్‌డి- 10 కాలువను కమలాయపల్లి గ్రామం నుంచి పోతుందని అక్రమంగా గండికొట్టే ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్కాలిక జోవోను జారీచేసి మండల ప్రాంత రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కమలాయిపల్లి గ్రామానికి మాత్రమే సాగునీరు ఇవ్వాలని మిగతా గ్రామాలకు సాగునీరు ఇస్తే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. తాత్కాలిక జీవోను శాశ్వత జీవోగా మార్చితే మండల రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాగుల సారయ్య, బద్దిపడగ కిష్టారెడ్డి, వేణు చక్రవర్తి, రచ్చ సిద్దు, వెంకట్‌రెడ్డి, అకుబత్తిని రాము, రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**చౌటకూరు, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యనుఅందుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీమ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 26 ఏండ్ల తరువాత ఒక చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ రోజును ఆనందంగా గడిపారు. నాడు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు నారాయణ, దిగంబర్, రామకృష్ణ, సాయిబాబు, కృష్ణారెడ్డిలను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి శాలువా పూలమాలలతో సత్కరించి మమెంటోలను అందించి ఆశీర్వచనాలు అందుకున్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రోగితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, మార్చి 8 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కొల్చారం మండల పరిధిలోని రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఎఎన్సీ క్లినిక్‌ను సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు?, ఏం అయ్యింది?, ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది?, కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది?, మందులు సమయానుగుణంగా వేస్తున్నారా?, టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది? అని అడిగారు. ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు. తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్‌లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి వాటి రిపోర్ట్‌లను సకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.



### వేంకటేశ్వరస్వామి దేవాలయం

## వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని పారుపల్లి వీధి పాత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో 55వ వార్షికోత్స బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగవైభవంగా ప్రారంభమైనాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించే 55 వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నిర్వాహకులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు శనివారం సాయంత్రం అంకురార్పణ పూజలతో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. ఈనెల 9న ఉదయం 8 గంటల నుంచి స్వామి వారికి 108 కళాశాలలో అభిషేకం మూల మంత్ర హవనం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు నిత్య హోమం, శ్రీ భూ నీళా సమేత లక్ష్మీ వేంకటేశ్వర ఎదుర్కొలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈనెల 10న లక్ష్మీ హవనం, మధ్యాహ్నం శ్రీ భూ నీళా సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సం నిర్వహించనున్నారు. ఈనెల 11న పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం సిద్దిపేట పట్టణంలోని ప్రధాన వీధులగుండా శ్రీ భూ నీళా సేమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వార్ల రథోత్సవం నిర్వహించనున్నారు. ఈనెల 12న రాత్ర 7 గంటలకు స్వామి వారికి ఏకాంత సేవలతో బ్రహ్మోత్సవాలు ముగించనున్నాయి. స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అశీస్సులు పొందాలని సేవా సమితి ప్రతినిధులు కోరారు.

## మహిళలు హక్కులను కాపాడుకోవాలి

**పెద్దశంకరంపేట, మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలు హక్కుల సాధనకు కృషి చేయాలని 161వ నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి అన్నారు. శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 161వ జాతీయ రహదారి కార్యాలయంలో, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మహిళా ఉద్యోగులను జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్స్ ఇంజనీర్ మహ్మద్ రహమాన్, మేనేజర్ మోయినోద్దీన్, సైట్ ఇంజనీర్ కిరణ్, ప్రశాంత్, ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ సునీత తదితరులున్నారు.



మహిళ దినోత్సవంలో పాల్గొన్న మహిళలు



డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా దీక్షలో పాల్గొన్న మహిళలు

## మండల జెఎసి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

### -డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా దీక్షలో పాల్గొన్న మహిళలు

**గుమ్మడిదల, మార్చి 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నల్లవల్లి ప్యారానగర్‌లో డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 31వ రోజుకు చేరింది. శనివారం మహిళా దినోత్సవం సందర్బంగా మండల మహిళా జేఏసీ అధ్యక్షురాలు ఇందుల మల్లమ్మ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష శిబిరంలో కేక్ కట్‌చేసి మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్బంగా మల్లమ్మ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన డంపింగ్ యార్డ్‌ను తక్షణమే విరమించుకొని ఇక్కడి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. డంపింగ్ యార్డ్ ఆపకుండా ప్రభుత్వం మొండికి పోయి అలాగే చేస్తామంటే ఊరుకునే మహిళలం కాదని, సమ్మెను 13 గ్రామాల మహిళలతో ఉధృతం చేసి మా పిల్లల భవిష్యత్తు కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమవుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. మరి కొంతమంది మహిళలు మాట్లాడుతూ ఇక్కడి ప్రాంత ప్రజలు, మహిళలు, వ్యవసాయదారులు, మహిళా రైతులు పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న 13 గ్రామాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, వాతావరణ కాలుష్యంతో వేల బ్రతుకులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉందని, వీలైనంత త్వరలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు మానుకోవాలని కోరారు. డంపింగ్ యార్డ్ బదులుగా గ్రామాల్లో చదువుకున్న మా విద్యార్థులకు భవిష్యత్తు చూపించే ఉత్పత్తి కారకాల నిర్మాణం ఏదైనా వాతావరణానికి ఆటంకం కలిగించని ఎలాంటి పరిశ్రమనైనా నెలకొల్పి జీవనోపాధి, ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి చిమ్ముల దీప నరేందర్ రెడ్డి, మహిళలు జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన బీజేపీ నాయకులు

**పెద్దశంకరంపేట, మార్చి 8 ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిని శనివారం ఆయన నివాసంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్‌లు పుష్పగుచ్ఛం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కరీంనగర్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందడంతో ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బుగుడాల కృష్ణ, భూషణం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

### వార్తకు స్పందన

### విద్యార్థునులను చితకబాదిన

## ఉపాధ్యాయినిపై అధికారుల విచారణ

**కంగ్టి, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయిని 7మంది విద్యార్థినులను చితకబాదిన సంఘటనలో శనివారం జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు జిసిడిఓ సుప్రియ మాధవి విచారణ నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులపై ఉపాధ్యాయిని సురేఖ 'విద్యార్థినులను చితకబాదిన ఉపాధ్యాయిని, దెబ్బలు చూసి రోధించి తల్లి శీర్షికతో 'వార్త' కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే. పాఠశాలకు చేరుకున్న అధికారులు ఉపాధ్యాయిని చేతిలో దెబ్బలుతిన్న ఏడుగురు విద్యార్థినులతో వేరు వేరుగా మాట్లాడి వివరాలను సేకరించారు. దెబ్బలు తిన్న విద్యార్థినులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సంబంధిత ఉన్నతాధికారులకు అందచేస్తామన్నారు. పాఠశాలలో జరిపిన విచారణ నివేదికను జిల్లా కలెక్టర్, డీఈఓలకు పంపిస్తామన్నారు. దెబ్బలుతిన్న విద్యార్థినుల తల్లి దండ్రులు పాఠశాల తీరుపై ఆసహనం వ్యక్తం చేశారని ఎంఈఓ రహిమోద్దీన్ గుర్తుచేశారు. బాధిత ఉపాధ్యాయినిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ వివరించారు. పాఠశాలలో మరోమారు ఇలాంటి సంటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ చేశారు.

## ఘనంగా అమ్మవార్లకు బోనాల ఊరేగింపు



ప్రజ్ఞాపూర్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

**గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):** కనీవినీ ఎరుగని రీతిలో దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ప్రజ్ఞాపూర్‌లో ఆధ్యాత్మిక వైభవం ఏర్పడింది. అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా గత వారం రోజుల నుండి అమ్మవార్ల ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం దేవతామూర్తులకు బోనాలు సమర్పించారు. దేవతామూర్తుల ప్రతిష్ట మహోత్సవం సందర్బంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మహిళలు పెద్దఎత్తున డప్పుచప్పుళ్ల మధ్య బోనాలను ఎత్తుకొని ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. నాభూతో నా భవిష్యత్ అన్న విధంగా మహంకాళమ్మ, పెద్దమ్మతల్లి, నల్లపోచమ్మ దేవతామూర్తుల ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవార్ల కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. త్రిశక్తి ఆలయాన్ని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు ధరం గురువారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. త్రిశక్తి ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొంటున్నారు. మొత్తానికి దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమాలు ఆదివారంతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కదుళ్ల ఎల్లేశం, కోశాధికారి శ్రీరాం కృష్ణ, ఉపాధ్యక్షుడు కదుళ్ల దేవేందర్, సంయుక్త కార్యదర్శి ఎల్ల శ్రీనివాస్, ఎల్ల మల్లేశం, ఎల్ల వెంకటేశం, పూదరి రాజలింగం, నర్సింలు, శ్రీరాం ముత్యాలు, బోయిని కుమార్, కాటు కళ్యాణ్, పెద్దరాజు, చిన్నరాజు, కదుళ్ల రామరాజు, నందాసు ఇందిర ప్రభాకర్, కుడిక్యాల రాములు, నాగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌క్యాంపుల ఏర్పాటుపై సమీక్ష

**రామాయంపేట, మార్చి 8, ప్రభాతవార్త :** జిల్లాలోని తూప్రాన్ మండలంలో ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణపై రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సమావేశమైంది. ఈమేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర నాయకుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా చైర్మెన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌తో రెండు గంటలపాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. సుమారు 8 లక్షల రూపాయల విలువైన ఖర్చుతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించారు. వి.ఎస్.టి సంస్థ సౌజన్యంతో తూప్రాన్ మండలంలోని మూడు గ్రామాలు ఎంచుకొని రెండు వేల మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించే వీలుగా ఈ శిబిరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశ:లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమె యాదగిరి, మెట్టు యాదగిరి, మద్దెల రమేష్ మద్దెల సత్యం ఉన్నారు.



మృత్యువాత పడిన కోళ్లను ట్రాక్టర్‌లో తరలిస్తున్న దృశ్యం

## అంతుచిక్కని వైరస్‌తో వేలాది కోళ్లు మృత్యువాత

### పౌల్ట్రీ రైతుల పరేషాన్

**చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త:** మండలంలోని పౌల్ట్రీల్లో కోళ్ల మృత్యువాత కలకలం రేపుతోంది. అంతుచిక్కని వైరస్‌తో వేలాది కోళ్ల మృత్యువాత పడుతుండటం పౌల్ట్రీ ఫాం నిర్వాహకులను కలవరపెడుతుంది. శనివారం మండల పరిధి గవ్వలపల్లి శివారులోని జనార్ధన్‌కు చెందిన కోళ్ల ఫాంలో వ్యాధి సోకడంతో సుమారు 6200 కోళ్లు మృత్యువాత పడ్డాయి. అలాగే జంగరాయి గ్రామానికి చెందిన యాదగిరి, భూపాల్‌రెడ్డిలకి చెందిన పౌల్ట్రీలో 1100 పైగా కోళ్లు మృత్యువాతపడ్డాయి. మూడు రోజుల నుండి కోళ్లకు వ్యాధి సోకి చనిపోవడంతో పూర్తిగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.

## ఉరేసుకుని ఓడిఎఫ్ రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

**చౌటకూర్, మార్చి 8 ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మారెడ్డిగూడెంలో గిరిజన తాండలో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ కథనం ప్రకారం...బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాకు చెందిన మూడ్ తుకారం(65) సంగారెడ్డి మండలం ఎద్దుమైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగిగా విధులు నిర్వహించి 5 సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందారు. తుకారంకు భార్య మంగ్లి, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురికి వివాహం చేయగా మరోఇద్దరికి వివాహం జరగాల్సి ఉంది. తరుచుగా కుటుంబ కలహాలు చోటుచేసుకోవడంతో మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో తాండకు వెళ్లివస్తానని రెండు రోజుల క్రితం ఇంట్లో చెప్పి బయలుదేరారు. రెండు రోజులపాటు తాండాలోనే ఉండి శనివారం పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయమై తండావాసులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ పంచనామా నిర్వహిచి మృతదేహాన్ని పోస్టుమార్టానికి సంగారెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లేడీస్ హాస్టల్‌లో స్పై కెమెరాల కలకలం

### -అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు.. హాస్టల్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు.. హాస్టల్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**అమీన్‌పూర్, మార్చి 8 ప్రభాతవార్త:** ప్రభుత్వాలు విద్యార్థినీలు, మహిళల భద్రత కోసం ఎన్ని చట్టాలు అమల్లోకి తీసుకొచ్చిన మహిళలకు, విద్యార్థినీలకు రక్షణ లేకుండా పోతోంది. అఘాయిత్యాలు మాత్రం రాష్ట్రంలో రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్‌పరిధిలోని కిష్టారెడ్డిపేటలో దూర ప్రాంతాల నుంచి వచ్చి మైత్రి విల్లాస్‌లోనీ హాస్టల్‌లో 30 మంది విద్యార్థులను డబ్బులు ఇచ్చి నివాసం ఉంటున్నారు. హాస్టల్ నిర్వాహకుడు బండారు మహేశ్వర్(41) నాలుగేళ్లుగా హాస్టల్ నడుపుతున్నాడు. దుర్మార్గుడు విద్యార్థినీలను వదలడం లేదు. విద్యార్థినీలు ఉంటున్న హాస్టల్‌లో రహస్యంగా స్పై కెమెరాలు ఏర్పాటు చేయడం ఆందోళన కలిగిస్తుంది. శుక్రవారం హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినీలు స్పై కెమెరాలు ఉన్నట్లు అనుమానం రావడంతో తల్లిదండ్రులతో కలిసి అమీన్‌పూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన ఎస్ఐ సోమేశ్వరి హాస్టల్‌కి వెళ్లి గదులను తనిఖీ చేయగా స్పై కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్ధారణకు వచ్చారు. స్పై కెమెరాలోని మెమరీ కార్డును పరిశీలించారు. లేడీస్ హాస్టల్ నిర్వాహకుడు స్పై కెమెరాలకు మెమొరీ కార్డు అటాచ్ చేసి వీడియోలను స్టోర్ చేశాడు. ఈ క్రమంలో హాస్టల్ యజమాని బండారు మహేశ్వర్‌ను పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. అతనిపై 138/2025 యు/ఎస్ 77 బీఎన్ఎస్‌యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సీఐ నరేష్ తెలిపారు. స్పై కెమెరాల వ్యవహారం బయటపడడంతో విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.







హాస్టల్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు.. దొరికిన స్పై కెమెరాలు.. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



విజేతలకు ట్రోఫీ అందచేసిన దృశ్యం

## గీతంలో విజయవంతంగా ముగిసిన గస్టో

### విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాల ప్రదానం

**పటాన్‌చెరు, మార్చి 8, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ నిర్వహించిన అంతర్ విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా ఉత్సవం, గస్టో 2025, క్రీడాతత్వం, సమష్టికృషి, అజేయమైన క్రీడా స్ఫూర్తితో విజయవంతంగా ముగిసింది. ఇది కేవలం ఒక క్రీడా పోటీలుగానే కాక, ఓర్పు, ఐక్యత, అవిశ్రాంతంగా రాణించాలనే తపనల పండుగగా సాగింది. ఉత్కంఠభరితమైన ప్రారంభ మ్యాచ్ నుంచి ఉత్సాహ భరితమైన చివరి క్షణాల వరకు, టోర్నమెంట్ అద్భుతమైన విన్యాసాలు, ఉత్కంఠభరితంగా ఆటలను ప్రదర్శించడమే గాక, ఇందులో పాల్గొన్న వారందరిపై చెరగని ముద్ర వేసింది. గస్టో అంటే కేవలం గెలవడం, లేదా ఓడిపోవడం కాదని, ఇది పట్టుదల, స్నేహం, క్రీడల ద్వారా జీవితంలోని గొప్ప పాఠాలను నేర్చుకోవడంగా నిర్వాహకులు అభివర్ణించారు. జీవితంలోని ప్రతి రంగంలోనూ బృంద కృషి, అంకితభావం, క్రీడా స్ఫూర్తి యొక్క విలువలను ముందుకు తీసుకెళ్లాలని వారు అభిలషించారు. ఇది విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త డాక్టర్ పి.త్రినాథరావు, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, మేనేజర్ తపస్వి తదితరులు విజేతలకు క్రీడా ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. బ్యాడ్మింటన్ (డబుల్స్) విజేత కేఎల్ యూహైదరాబాద్, రెండో స్థానం గీతం బాస్కెట్ బాల్ (పురుషులు) విజేత మహీంద్రా విశ్వవిద్యాలయం, రెండో స్థానం గీతం కబడ్డీ (మహిళలు) విజేత గీతం, రెండో స్థానం ఎంఆర్ సీఈటీ కబడ్డీ (పురుషులు) విజేత ఎంఎల్ఆర్ఐటీ, రెండో స్థానం గీతం టేబుల్ టెన్నిస్ (పురుషులుసింగిల్స్) విజేత ఎంసీఈటీ, రెండో స్థానం శ్రీనిధి టేబుల్ టెన్నిస్(పురుషులుడబుల్స్) విజేత ఎంసీఈటీ, రెండో స్థానం గీతం టేబుల్ టెన్నిస్ (మహిళలుసింగిల్స్) విజేత అవినాష్ కళాశాల, రెండో స్థానం కేఎస్ఆర్ యూహెచ్ఎస్ త్రోబాల్ విజేత గీతం, రెండో స్థానం మహీంద్రా విశ్వవిద్యాలయం వాలీబాల్ విజేత ఎంఆర్ సీఈటీ, రెండో స్థానం గీతం క్రికెట్ విజేత ఎస్ఆర్ సీఈటీ, రెండో స్థానం వీజేఐటీ ఫుట్ బాల్ (పురుషులు) విజేత మహీంద్రా విశ్వవిద్యాలయం, రెండో స్థానం గీతం ఈ కార్యక్రమాన్ని విద్యార్థిని ఓంకారిణి పాండే సమన్వయం చేశారు. గజ్జె 2025ని మరపురాని అనుభవంగా మార్చడంలో సహకరిం చిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గస్టో 2026ను మరింత ఉన్నతంగా, సాటిలేని ఉత్సవంగా, క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే సిసలైన వేదికగా నిలపాలని ఆమె అభిలషిస్తూ, ఈ వేడుకలను ముగించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### -మెదక్ ఎంపి రఘునందన్ రావు



ఎంపీ రఘునందన్‌రావుతో వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, మార్చి 8 ప్రభాతవార్త:** అమీన్‌పూర్‌లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు స్పందిస్తామని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు. శనివారం అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్ రావును కలిసి అమీన్‌పూర్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అమీన్‌పూర్ నుంచి శ్రీదేవి థియేటర్ వరకు ఉన్న రోడ్డు సక్రమంగా లేక అమీన్‌పూర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అసోసియేషన్‌సభ్యులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పట్టణంలో అంతర్గత రోడ్లు, పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ అమీన్‌పూర్ పరిధిలో ఉన్న సమస్యలపై తాను ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల్‌రెడ్డి, కొండ లక్ష్మణ్, మహేశ్వర్ రెడ్డి, ఉదయ్ కుమార్, వెంకట పుల్లారెడ్డి, వెంకటకృష్ణ, రఘు, రామ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏది లేదు : ఎంఇవో



స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త:** కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏది ఉండదని మండల విద్యాధికారి పుష్పవేణి అన్నారు. శనివారం జంగరాయి తండా పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వయంపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పారిశుధ్య కార్మికులకు టిఫిన్ బాక్సుల పంపిణీ

**రామాయంపేట, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నాడు రామాయంపేట పట్టణంలో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ మహిళ పారిశుద్ధ్య కార్మికురాలికి సన్మానం... అలాగే 18 మంది మహిళా పారిశుద్ధ్య కార్మికురాళ్లకు వారి సేవలకు గుర్తింపుగా స్టీల్ టిఫిన్ బాక్స్‌ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులను అందజేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అన్ని రకాల చర్యలు చేపడుతుందని తెలిపారు. గతంలో తాను కూడా వార్డు సభ్యునిగా, కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో పేదలకు సేవా కార్యక్రమం ద్వారా ఆదుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, వైద్య శిబిరాల నిర్వాహణ చైర్మెన్ దామోదర్‌రావు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మద్దెల సత్యం, మద్దెల రమేష్, పాతూరి సిద్దరాములు, దారం రమేష్, సతీష్, మాధవరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ విభాగంలో సేవలు అందిస్తున్న మహిళలకు సత్కారం

**బేగంపేట మార్చి 8, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా బేగంపేట ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా బేగంపేట ట్రాఫిక్ అడిషినల్ డీసీపీ వేణుగోపాల్ రెడ్డి మహిళా సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పాప య్య సిబ్బంది పాల్గొన్నారు.



ఎంసిహెచ్‌లో మహిళా సిబ్బందితో ఎమ్మెల్యే రోహిత్



శివ్వంపేటలో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం





అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం



అమీన్‌పూర్ మహిళా దినోత్సవ వేడుకల దృశ్యం



మహిళా కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్ఐ



శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో...



వాగ్దేవి పాఠశాలలో



మాట్లాడుతున్న డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి

# మహిళలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలి

### మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 8 ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించాలని, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మెదక్ ఎంసిహెచ్‌లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శివదయాల్ పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పట్టుదలతో ప్రతి రంగంలో మహిళలు ముందు వరుసలో ఉండి ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ కౌన్సిలర్‌లు రాగి అశోక్, లక్ష్మీనారాయణ, ఎస్‌డి. క్రిష్ణ, దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బాని, హరిత, వేదావతి, స్వరూప, సాధిక్, మైసన్, ఉమర్, తాహేర్ పాల్గొన్నారు.

**దొంతిలో...**

**శివ్వంపేట, మార్చి 8 (ప్రభాతవార్త) :** మండలంలోని దొంతి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వర్గీయ లింగోజిగారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ వి సుబ్రహ్మణ్యం జోన్ చైర్ పర్సన్ లైన్స్ క్లబ్ ఆఫ్ బాలనగర్ ఎలైట్ (302) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. మహిళలను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సౌమ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మహేందర్‌రెడ్డి, కృషి విజ్ఞాన సంస్థ సభ్యులు లక్ష్మీ కాంతారావు, రాములు, సత్యనారాయణ, మహిళలు సుష్మ, లక్ష్మి, నర్మదా, పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అల్లాదుర్గం సీఐ రేణుకరెడ్డి అన్నారు. శనివారం టేక్మాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూర్బా వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి హర్షిత, పశు వైద్యాధికారి సౌమ్యా, కస్తూర్బా యస్ఓ బాలమణిలను పూల మాలలు వేసి శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అకట్టుకున్నాయి. అనంతరం సిఐ రేణుకరెడ్డి మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో ముందు ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు యాదయ్య, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆనంద్, సీనియర్ నాయకులు భాగయ్య, మహేంధర్, ప్రెస్‌క్లబ్ నాయకులు కృష్ణ, వెంకట్, అశోక్, రాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రీన్ ఫీల్డ్‌లో...**

**అమీన్‌పూర్, మార్చి 8 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అమీన్‌పూర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ గ్రీన్ ఫీల్డ్‌లోని నివాసంలో ఆయన సతీమణి ఉమారాణి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిసంవత్సరంలాగానే ఈ సంవత్సరం మహిళా దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 8 ప్రభాతవార్త:** మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ వారి సహకారంతో సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని ఇళ్లల్లో పనిచేస్తున్న గృహ కార్మికులకు మహిళ దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా అంటే ఒక శక్తి స్వరూపిణి మహిళ లేనిదే సృష్టిలేదన్నారు. గృహ కార్మికుల డిమాండ్లు నెరవేరాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడ్వ్యాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి ,మెడ్వాన్ కోఆర్డినేటర్ స్వప్న , పార్కర్ కోఆర్డినేటర్ మహజీబ్ , మెడ్వాన్ స్టాఫ్ గృహ కార్మికులు పాల్గొన్నారు.

**శ్రీవాగ్దేవి పాఠశాలలో...**

**పటాన్‌చెరు, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల డైరెక్టర్ అంబవరం ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, కరెస్పాండెంట్ సుమతి రెడ్డి మహిళా ఉపాధ్యాయలతో కలిసి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, సృష్టిలో జీవమే లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కేక్ కట్ చెసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో...**

**పటాన్‌చెరు, మార్చి 8, ప్రభాతవార్త:** బొల్లారంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కనుల పండువగా జరిగింది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, విద్యార్థుల మాతృమూర్తులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలు ఉత్సాహభరితంగా సాగి, తల్లులు తమ క్రికెట్ ప్రతిభను ప్రదర్శించి అందరినీ అలరించారు. విజేతలకు బహుమతులను అందజేయడం ద్వారా వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల మాతృమూర్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో...**

**చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్‌లోని మహిళా కానిస్టేబుల్ సౌజన్యను ఎస్ఐ నారాయణగౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో పోటి పడుతూ అన్నిరంగాల్లో ముందుకు సాగాలన్నారు. అంతకు ముందు అంగన్‌వాడీటీచర్లను చంద్రశేఖర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణ్, కానిస్టేబుల్ శ్యాం, చంద్రశేఖర్, నరేష్‌గౌడ్, శ్రీమన్, స్వామి ఎన్నారు.

## చదువుకున్న పాఠశాలకు వైద్య సేవలు అందించటం అభినందనీయం

**ముషీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పూర్వ విద్యార్థిని, వైద్యురాలిగా తాను చదువుకున్న పాఠశాలకే వచ్చి, వైద్య సేవలు అందించటం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్, ఇంగ్లీష్‌యూనియన్ స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. శనివారం కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ పాఠశాలలో హెచ్ఆర్‌సీ హాస్పటల్, బేగంపేట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో చదివిన ఒకప్పటి విద్యార్థిని, ప్రస్తుతం వైద్యురాలిగా సేవలు అందిస్తున్న డాక్టర్ రమ్యారెడ్డి, ఆమె స్నేహి తులు డాక్టర్ దాయంక, డాక్టర్ దీప్తి, డాక్టర్ వినతి, డాక్టర్ అన న్య పాల్గొని, పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లి తండ్రులకు, బస్తీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందు లను ఉచితంగా అందచేశారు.

### మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్

**నిజాంపేట్, మార్చి 8, ప్రభాతవార్త**

మహిళా దినోత్సవం సందర్భంగా 4 వ డివిజన్ నందు జరిగిన ఉచిత హెల్త్ క్యాంపునకు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తమ డివిజన్ ప్రజలకు జి సురేంద్ర కుమార్ యాదవ్, వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యసేవల ను ప్రశంసిస్తూ, అందరూ ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇలాంటి ప్రజా సేవలకు తమ మద్దత్తు ఎల్లవే ళలు ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన వెల్ఫేర్ సభ్యులు యుగందర్ రెడ్డి, సుబ్బు, శివ, వెంకట్రావ్, చంద్ర, పవన్, మహమూద్, మహేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామారావు, అభినందించారు.

### 25నుంచి భగవద్గీత భాగవత ధర్మ శంఖారావం"

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:**

గోల్డెన్ అవతార్ యూనివర్సల్ చైతన్య మహాప్రభు మహాభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలం చేగూర్ గ్రామంలోని కబ్జా శాంతి వనంలో ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు సనాతన భగవత్ గీత భాగవత ధర్మ శంఖారావం, ఒక కోటి గోవు పేడలతో మహా హరినామ సంకీర్తన యజ్ఞం తదితర ఆధ్యా త్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఏబీ చైతన్య దాస్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాలలో ఒక లక్ష శం ఖానాధంతో సనాతన భగవత్ గీత భాగవత ధర్మ శంఖారావం, ఒక కోటి గోవు పేడలతో మహా హరినామ సంకీర్తన యజ్ఞం నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, మేనేజింగ్ ట్రస్టీ రిదేశ్ జాగిర్దార్ అల్ ఇండియా ఓల్డ్ టెంపుల్ రెనోవేషన్ ఫౌండేషన్ వ్య వస్థాపకులు ఆర్కే జైన్, యుగ తులసి ఫౌండేషన్ ప్రతినిధి శివప్ర సాద్, శ్రీరామ అయోధ్య ట్రస్ట్ వ్యవస్థాపకులు కమలేశ్ ఆచార్య, హార్ట్‌ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ డైరెక్టర్ ప్రియదర్శిని పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో వీధి కుక్కల బెడదను నివారించాలి డాక్టర్ ఎన్.గౌతంరావు

**హైదరాబాద్, మార్చి 7 ప్రభాతవార్త**

పసిపిల్లల జీవితాలతో వీధి కుక్కలు చెలగాటమాడుతుంటే పట్టించుకోవడం లేదని బిజెపి సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత డాక్టర్ ఎన్.గౌతంరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరచడం అత్యం త దయనీయమని ఆయన పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజక వర్గంలో వీధి కుక్కలు పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతుం టే బల్దియా అధికారులు స్పందించరా అని ఆయన నిలదీశారు. వీధి కుక్కల బెడదపై సంబందిత బల్దియా అధికారులకు పలుమా ర్లు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం లేదని, దీంతో తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని విమ ర్శించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో గత రెండేళ్లలో నాలు గైదు మేజర్ ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ముఖ్యం గా గోల్నాక మూసి పరివాహక ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆయన చెప్పారు. కుక్కల బెడదపై ఫిర్యాదులు అ ందిన వెంటనే స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు చేపట్టాల్సిన అధి కారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. మూ సి పరివాహక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి వీధి కుక్కల బెడదను నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు బల్దియా అధికారులకు సహకరించి వీధి కుక్కల బెడదనువారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియ ర్ నాయకులు చందర్, సునిల్‌కుమార్, ఖాజా, సాయి ప్రసాద్, రాము, బల్దియా అధికారిని సుగుణ స్థానికులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 13న షిర్డీ సాయి లక్ష్మీ మహాయజ్ఞం

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:**

ఏప్రిల్ 13న షిర్డీ సాయి-లక్ష్మీ మహాయజ్ఞం 2025 కార్యక్రమాన్ని ఏప్రిల్ 13న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్టు నిర్వా హకులు తెలిపారు. శ్రీసాయిభక్తి లక్ష్మీ బాయి షిండే ట్రస్ట్, షిర్డీ నిర్వాహకులు శైలజమా షిండే, లక్ష్మీ బాయి షిండే ఆధ్వర్యంలో ఈ యజ్ఞం జరుగుతుందన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో యజ్ఞం నిర్వాహకులు అరుణ్ షిండే, నాగేశ్వరరావు, రామ్మోహన్ నా యుడు, డా. కిశోర్ మాట్లాడారు. 999హోమ గుండాలతో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యజ్ఞం జరుగుతుందన్నారు. యజ్ఞంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు వివరాలకు, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థి దశనుంచే చిన్నారులకు వైజ్ఞానిక అంశాలపై అవగాహన పెంచాలి : జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, మార్చి 8 ప్రభాతవార్త**

విద్యార్థి దశ నుంచే చిన్నారులకు విజ్ఞానదాయకమైన అంశాలపై అవగాహన పెంచటం అవసరమని శేరిలిం గంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫేయిర్ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరే టర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నియోజక వర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావులతో కలిసి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ విద్యార్థులు రూపొందించిన పలు వైజ్ఞానిక నమూనా లను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజ్ఞానశాస్త్ర ప్రాజెక్టు ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు నమూ నాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీ తత్వాన్ని ప్రదర్శి స్తుందన్నారు. ఈలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యా ర్థులలో ఆలోచన శక్తి, వివేకం పెంపొందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు సందీప్‌ముది రాజ్, శివ, రెహ్మాన్, సౌందర్యరాజన్, పాఠశాల అధ్యాపకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలి

**చిక్కడపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నికులాలు, వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అఖిల భారత గాండ్ల తెలికల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా బాలలక్ష్మి హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రరావు, కూతుర లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏ.రాజేందర్, విజయ ప్రసాద్, జె.ప్రసాద్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సాహితి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన మహిళామణులను సత్కరించారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు.

## 10న "మిలియన్ మార్చ్‌డే"ను జయప్రదం చేయాలి

### -తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పిలుపు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:**

గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని టియు జేఏసి ఛైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో వివిధ ప్రజా సంఘాలు, పార్టీల నాయకులతో కలసి కార్యక్రమ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2011 మార్చి 10న సీ మాంధ్ర దోపిడీ పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెం డా ఎత్తిన రోజని, తెలంగాణ ప్రజలు తెగించి తెగువతో పోరా డారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను, ఉద్యమ కారుల గోడును మాజీ సీఎం కెసిఆర్ విస్మరించి తెలంగాణను విధ్వంసం చేశాడని మండి పడ్డారు. మిలియన్ మార్చ్ తెలం గాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నిక ల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలం, రూ. 30,000 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న మిలియన్ మార్చ్‌డేను గుర్తు చేసుకునేందుకు హైదరాబాదుకు తరలిరావాలని తెలిపారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తి దినం సందర్భంగా అమర జ్యోతి నుంచి గన్ పార్క్ వరకు ర్యాలీ ఉంటుందని, ఈ కార్యక్రమంలో మేధావులు వివిధ ప్రజా సంఘాలు పార్టీల నాయకులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఉద్యమకారుల వేదిక అధ్యక్షుల కంచర్ల భద్రి, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రెంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి, పత్తిపాటి లక్ష్మీ కాంతం, చంద్రన్న ప్రసాద్, వి.యాదగిరి, డోలక్ యాదగిరి, స్వరూప పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మనోహరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం రామాయపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం వల్ల బండి యాదమ్మ కిరణా షాప్ దగ్ధమైంది. ఈ సంఘటన తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు పురం రవి సంఘటన స్థలానికి చేరుకొని పరామర్శించడం జరిగింది. తన వంతు సహాయంగా 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి సాయం కావాలన్నా చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మర్కంటి భిక్షపతి, కుమార్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, భాస్కర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, మార్కండే, బాబు, ప్రభాకర్, సాయికుమార్, సురేందర్, శ్రీనివాస్, ప్రవీణ్, వెంకటేష్, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన నాయకులు

**నర్సాపూర్, మార్చి 8 ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి దంపతులను మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సన్మానించారు. శనివారం గోదావరి అంజిరెడ్డి నర్సాపూర్ వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కన్వీనర్ పెద్ద రమేష్ గౌడ్, రాష్ట్ర మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బదే బాల్ రాజ్, బీజేపీ మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండం శంకర్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, నర్సాపూర్ పట్టణ ఉపాధ్యక్షుడు సంగసాని రాజు, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, నారాయణపూర్ బూత్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, బీజెవైఎం జిల్లా నాయకుడు వాల్దాస్ అరవింద్, నర్సాపూర్ ఉపాధ్యక్షుడు చారి తదితరులు పాల్గొన్నారు.

### మహిళలను సన్మానించిన బిజెపి నాయకులు

**నర్సాపూర్, మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో బీజేపీ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చిన్న రమేష్ గౌడ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్ద రమేష్ గౌడ్, బీజెవైఎం నాయకుడు వాల్దాస్ అరవింద్ గౌడ్, మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాదే బాల్‌రాజ్, మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు గుండం శంకర్, నర్సాపూర్ పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు సంగసాని రాజు, సీనియర్ నాయకులు సదానందచారి పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన బిజెపి నాయకులు

**నర్సాపూర్ మార్చి 8 ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి గారిని పట్టణ క్యాంపు కార్యాలయంలో బారాసా శ్రేణులు ఘనంగా సత్కరించారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యం గౌడ్ సూరారం నర్సింలు బారాసా మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్ ,పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, రాంచెందర్, రింగుల ప్రసాద్, ఆనంద్, రాకేష్ గౌడ్, హైమద్, సుధాకర్‌రెడ్డి, సద్దాం, జాన్‌రత్న, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరుకావడం జరిగింది.

## వ్యాపారుల నుంచి పన్నులు వసూలు చేసి ప్రభుత్వ ఖజానా నింపాలి

**గోషామహల్, మార్చి 8ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులస్దుల నుంచి బకాయిలను రాబట్టి ప్రభుత్వ ఖజానాకు జమ చేసే విధంగా వాణిజ్యపన్నులశాఖ ఉద్యోగులు కృషి చేయాలని తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ డైరెక్టర్ కె.హరిత అన్నారు. తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేనీ, అసోసియేషన్ అధ్యక్షులు టి.శ్రీనివాస్‌రెడ్డి, అబిడ్స్ డివిజన్ అధ్యక్షులు విక్టర్‌పాల్ ఆధ్వర్యంలో డైరెక్టర్ కె.హరితను కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వాణిజ్యపన్నుల శాఖలో పని చేస్తున్న అన్నివిభా గాలకు సంబంధించిన పై స్థాయి నుంచి కిందిస్దాయి వరకు ఉద్యోగులందరు మార్చినెలలో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన బకాయిలను వ్యాపారులస్దుల నుంచి వసూలు చేయాలని సూచించారు. వాణిజ్యపన్నుల శాఖకు మంచిగుర్తింపు తేవాల న్నారు. ఉద్యోగుల సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకుగాను కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు చెప్పారు. ఏసిటిఓ గెజిటడ్ హోదా గురించి వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో వాణిజ్య పన్నులశాఖ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితతో చెప్యాల రాజేశ్వర్‌రావు, మేఘనారాణి

## ఎమ్మెల్సీ కవితను కలిసిన రాజేశ్వర్‌రావు

**గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఆర్డినేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు చెప్యాల రాజేశ్వర్‌రావు, సతీమణి మేఘనారాణిలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం హైదరాబాద్‌లో కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి



ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ సన్మానిస్తున్న పూజల హరికృష్ణ

**సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో సారి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా ముందుకు సాగాలని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి విశ్వనాథన్ పిలుపునిచ్చినట్లు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. హైదారాబాద్‌లో శనివారం విశ్వనాథన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. కాంగ్రెస్ పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగుల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని త్వరలోనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపినట్లు వివరించారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందన్నారు.

## కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

### సిపిఐఎస్ఎస్ ఛైర్మన్ పరశురాం



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త :** దేశంలో రిజర్వ్ బ్యాంక్ వ్యవస్థాపకులు ప్రపంచ మేధావి డా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఛైర్మెన్ జేరిపోతుల పరశురాం డిమాండ్ చేశారు. శనివారం రోజున సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ సంజీవతో కలసి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 26న ఢిల్లీలో నిర్వహించనున్న కళాకారులు ధూంధాం కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా కరెన్సీ విలువను ప్రజలకు తెలియజేసిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. అలాంటి మహానుభావుని ఫోటోను కచ్చితంగా కరెన్సీపై ముద్రించాల్సిన అవసం ఉందన్నారు. దీనికోసమే 26వ తేదీన ఢిల్లీలో పెద్ద ఎత్తున ధూం ధాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, మేదావులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి కళాసమితి వ్యవస్థాపకులు మక్కెర సంపత్, కవి రచయిత వడెపల్లి మల్లేశం, రాజు, అశోక్, సంపత్, వెంకట్, రవిందర్, శ్రీకాంత్, మహేందర్ ఉన్నారు.

## సమాన పనికి సమాన వేతన చట్టం అమలుచేయాలి

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య





గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

**గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):** మహిళలందరికీ సమాన పనికి సమాన వేతన చట్టం అమలుచేయాలని, కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మొదట ఓటు హక్కు కోసం, పని గంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లింగ వివక్షను పోరాటం నిర్వహించారని తెలిపారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు 16, 18 గంటల పని ఉన్న కారణంతో పనిగంటలు తగ్గించాలని, ఆరోగ్య సమస్యలు, ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యుడు మరాఠి కృష్ణమూర్తి, ఆర్‌పి సంఘం జిల్లా కార్యదర్శి సుభద్ర, కల్పన, మనోహరి, సుధారాణి, ఫాతిమా, సంధ్యారాణి, పావని, మసూదున్నీసా, వరకుమారి, భవాని, కృష్ణలీల, బాలమణి, జ్యోతి, రజిని, రాణి పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

**సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త :** విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని క్రాంతి హైస్కూల్ ఛైర్మన్ అర్పితరెడ్డి, కరస్పాండెంట్ భగవాన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మైత్రి వనం క్రాంతి హైస్కూల్‌లో శనివారం విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగాలలో ప్రదర్శించిన ప్రయోగాలు, ప్రాజెక్టులు తల్లిదండ్రులను చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అసక్తిని పెంచుతాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

# ప్రతాప్‌రెడ్డి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలి

### గజ్వేల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎఫ్‌డిసి మాజీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డబుల్ బెడ్‌రూం ఇళ్ల బాధితులకు ఇళ్లు ఎందుకు అప్పజెప్పలేదని గజ్వేల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ఆర్అండ్ఆర్ కాలనీని ఆసియాలోనే అద్భుతంగా నిర్మించామని ఎన్నికల సమయంలో త్రిడీ వీడియోలు చేసి ప్రచారం చేసుకున్నారు కదా, కనీస అవసరమైన శ్మశానవాటిక, ఖబ్రస్థాన్ కట్టలేక పోయారన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీవాసులకు ఇండ్లు ఖాళీ చేయించేటప్పుడు అప్పటి ప్రభుత్వం రవాణా ఖర్చుల కింద ప్యాకేజీకి రూ.50వేలు కేటాయిస్తే అవి ఎవరు దండుకున్నారో బయట పెట్టాలన్నారు. పాపము సొమ్ములో ప్రతాప్‌రెడ్డి భాగస్వామియే అని మరిచిపోకన్నారు. నిర్వాసితుల ఉసురు కెసిఆర్‌కు తగులుతుందని, సర్వం కోల్పోయిన త్యాగధనులతో రాజకీయాలు చేయడం సరైందికాదన్నారు. నీకు దమ్ముంటే కెసిఆర్‌ను గజ్వేల్‌కు రమ్మను లేదా మీతో పాటు మేము ఫాంహౌజ్‌కు వచ్చి డబుల్ బెడ్ రూం ఇళ్లకు ధర్నా చేద్దామన్నారు. మల్లన్నసాగర్ నిర్మాణం పేరిట ఏడు గ్రామాల ప్రజలను కెసిఆర్, హరీష్‌రావు, వారి తాబేదార్ ప్రతాప్‌రెడ్డి నిలువునా మోసం చేసి అనుచరులకు నిబంధనలకు విరుద్ధంగా వందల కొలది ప్లాట్లు, కోట్ల నగదు దోచిపెట్టినట్లు విమర్శించారు. కెసిఆర్ అండతోనే అవినీతి, అక్రమాలకు పాల్పడగా మల్లన్నసాగర్‌లో ఉన్న సమస్యలపై ప్రశ్నించే వారిపై హత్య చేసేందుకు సైతం కుట్రలు పన్నిన విషయాన్ని గుర్తుచేశారు.



మాట్లాడుతున్న వంటేరు నరేందర్‌రెడ్డి

### దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంది

### -మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్

పది సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలో ఉండి మొదటిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత గజ్వేల్ నడిబొడ్డున భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసి గజ్వేల్ ప్రజలకు అండగా నేనున్నానంటూ కాలికి ముళ్లు దిగితే నోటితో తీస్తానని, పేదల కోసం 5వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తానని మాట ఇచ్చి తప్పిన ఘనుడు కెసిఆర్ కాదా అని మాజీ మున్సిపల్ ఛైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఘాటుగా విమర్శించారు. వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, గతంలో మల్లన్నసాగర్ బాధితుల సమస్యల కోసం కెసిఆర్‌ను తన ఇష్టం వచ్చినట్లు తిట్టిన సంగతి మరిచిపోయారా అన్నారు. డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చే బాధ్యత గజ్వేల్ ఎమ్మెల్యేపై ఉందన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతిపాదన పంపి డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ఏఎంసి వైస్ ఛైర్మన్ సర్దార్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి రాజకీయ డ్రామా ఆడుతున్నారని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇందిరాపార్కు-కోటమైసమ్మ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు రోడ్డు వేయకుండా అడ్డుపడ్డారని, అధికారం వచ్చిన తర్వాత అవేమీ పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణం కొరకు ఇల్లు కోల్పోయిన బాధితులకు పైసా నష్టపరిహారం ఇప్పించలేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రతాప్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని, మాటలు ఎవరూ నమ్మరన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రజల సమస్యలను గుర్తుకురాలేదా అని ఎద్దేవచేశారు. కార్యక్రమంలో ముంపు గ్రామాల నాయకులు, ఏఎంసి డైరెక్టర్ నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, కుంట్ల లక్ష్మారెడ్డి, సుభాష్‌చంద్రబోస్, ముట్రాజ్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ జహీర్, లక్ష్మణ్, పెర్క నాగరాజు, ఆంజనేయులు, గాడిపల్లి శ్రీనివాస్, నేత నాగరాజు, శివులు, జాపల్లి లక్ష్మణ్, అరుణ్, ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, శ్రావణ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, జహంగీర్, హస్సాన్, మల్లారెడ్డి పాల్గొన్నారు.





మాట్లాడుతున్న వక్తలు

## చట్టాలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలి

### టిఎస్ యుటిఎఫ్

**సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 8 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ప్రమాదంలో మహిళల హక్కులు మన కర్తవ్యం" అనే అంశంపై సంగారెడ్డి పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.అరుణశ్రీ,, డాక్టర్ లలిత ఫెర్టిలిటీ హాస్పిటల్, సౌజన్య అడ్వకేట్ , సుమయ్య అడ్వకేట్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పని ప్రదేశంలో, ప్రయాణంలో కుటుంబంలో రక్షణ కోసం నిర్భయ చట్టం, గృహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం తీసుకొచ్చి అమలు చేస్తున్న పరిస్థితి ఉన్నప్పటికీ వాటి అమలులో జాప్యం జరగడం, కొన్ని సందర్భాల్లో అమలుకు నోచుకోకపోవడం లేదని, ప్రభుత్వాలులు ఆ చట్టాలని కచ్చితంగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అమరేశ్వరి, జిల్లా కార్యదర్శులు వి. అనురాధ, కృష్ణకుమారి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసన్న, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి. విశాలి, టీఎస్ యుటిఎఫ్ కేజీబీవీ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు విశాలాక్షి, టీఎస్ యుటిఎఫ్ నాయకులు నాగమణి, సౌభాగ్య, ఎం. సుచరిత, రాజేశ్వరి, ఉమారాణి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, ఆర్. సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు రవి, వై. నిరూప రాణి నాయకులు ఎం. జోష్ణ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 8 ప్రభాతవార్త :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ ఆఫీస్ మీటింగ్ హాల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా ఈ సందర్భంగా వివిధ రంగాలలో రాణించిన వారికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ జ్యోతి ర్మాయి, ఎంపీడీవో మధులత, యువ న్యాయవాది లక్ష్మి, సఖి సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ కల్పన, లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థి దశ నుండే భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అటువైపు ఎదిగేందుకు పట్టుదలతో కృషి చేయాలని సావిత్రిబాయి పూలే రమాబాయి అంబేద్కర్ చిట్యాల ఐలమ్మ మల్లు స్వరాజ్యం మహనీయులు పోరాడి హక్కులు సాధించారని అన్నారు ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, సామాజిక ఉద్యమ నాయకులు లలిత, శారమ్మలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, సింగర్ సుహాసిని, మహిళా నాయకురాలు అరుణ, దివ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివకుమార్ బి రాజు జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్ దివాకర్ శ్రీనివాస్ సామాజిక ఉద్యమ నాయకులు బసవరాజ్ పోతురాజు పవన్ పద్మ హారిక దివ్య విద్యార్థినిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహిళ ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం



డప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

## ఎస్సీ వర్గీకరణను నాలుగు గ్రూపులుగా చేయాలి

**మిరుదొడ్డి, మార్చి 8, ప్రభాతవార్త :** షమిం అక్తర్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్నికులాలకు రిజర్వేషన్లు అందేలా చూడాలని.. మంత్రి వర్గంలో మాదిగలకు రెండు పదవులు కేటాయించాలని..ఎస్సీ వర్గీకరణ 3 గ్రూపులుగా కాకుండా ఎబిసిడి అనే 4 గ్రూపులుగా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం చేసిన వర్గీకరణను స్వాగతిస్తున్నాం కానీ ప్రభుత్వం చేసిన వర్గీకరణలో లోపాలు ఉన్నాయని వాటిని సవరించి శాస్త్రీయంగా రిజర్వేషన్లు అన్ని కులాలకు పంచాలన్నారు. జస్టిస్ షమిం అక్తర్ గడువును నెలరోజులు పెంచడం జరిగిందని మాదిగలు ఈ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ సర్కారు మాదిగలను మోసం చేసే పనిలో ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మారం కుమార్, గటనీ శాంతికుమార్, శంకర్, గట్టని రాజనర్సు, రవి. రోడ్డ నరేష్, మల్లేశం, కర్ణాకర్, బాలపోచయ్య, వంశీ, నవీన్, కుమార్, భూపాల్, దీపక్, ప్రవీణ్, నితిన్, మహేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం



నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ పద్దతి ద్వారా శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా అరిగె ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్య దర్శిగా ముంద్రాతి వంశీ, గౌరవ అధ్యక్షునిగా కొడిశల ప్రశాంత్, ఉపాధ్యక్షు లుగా బందెల కరుణాకర్, ముంద్రాతి భానుకుమార్, కోశాధికారి తిప్పారం కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా అరిగె చింటు, ముంద్రాతి శివ, కొడిసెల రవి, కుక్కల ప్రవీణ్, గజ్వేల్ లింగం, బుర్రి మధు, ప్రచార కార్యదర్శిగా మిందె ప్రవీణ్, అధికార ప్రతినిధిగా క్షీరసాగరం నర్సింలు, సలహాదారు లుగా ఎడ్ల భూమయ్య, కొడిశెల గిరిబాబు, అరిగె అశోక్‌కుమార్, ముంద్రాతి రాజు, కృష్ణ, కుక్కల శ్రీనివాస్, కొడిశెల మల్లేశం, చంద ప్రవీణ్‌కుమార్, ఎడ్ల రవి, గజ్వేల్ శైలేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు చంద ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపిటిసి అరిగె అశోక్‌కుమార్, మాజీ సర్పంచ్ ఎడ్ల భూమయ్య, రాజు, భాస్కర్, రవి, నాగరాజు, కనకయ్య, ముఖేష్, గణేష్, శివప్రసాద్, బాలచందర్, నరేష్‌కుమార్, రవికుమార్, నర్సింలు, శేఖర్, కరుణాకర్, విలాస్‌కుమార్, ప్రశాంత్, వంశీ, భానుకుమార్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**కొల్చారం, మార్చి 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ ఆలయంలో శనివారం వేద మంత్రోచ్ఛరణల మధ్య పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ రావడంతో భక్తి పారవశ్యంతో ఆలయంలో సందడి నెలకొంది. అనంతరం ఆలయంలో శ్రీ పోచమ్మ తల్లికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం ముందు భజన భక్తులు భక్తి పాటలు పాడుతూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, పెద్దలు, భక్తులు తపాల్గొన్నారు.

# మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుంది

### అంతర్జాతీయ దినోత్సవంలో వక్తలు

**గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):** మహిళలు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని ఎఫ్‌డిసి మాజీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి ఛైర్మన్లు మాదాసు అన్నపూర్ణ, శ్రీనివాస్, ఖాజా విరాసత్‌అలీ, నవాజ్‌మీరా, వంటేరు ఉమా గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బబ్బూరి రజిత, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, గుంటుకు శిరీష రాజు, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివకుమార్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, అత్తెల్లి మాధవి శ్రీనివాస్, శీర్ల శ్యామల మల్లేశం, బొగ్గుల చందు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అరుణ భూపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మంజులరెడ్డి, సునీత, కోల సద్గుణ, అల్వాల బాలేష్, ఉమర్, అహ్మద్, ఫర్జానా, రజియా పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

**సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కారు మహిళలకు ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమాలను చేపడుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్టణ ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్‌లో పనిచేస్తున్నా మహిళా కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కారించి అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యాదరి మధు, గయాజుద్దీన్, హర్షద్, విజయ్, డేనియల్, అనిల్, అమాన్ తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్ రూరల్, మార్చి 7, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హుస్నాబాద్ బస్‌డిపోతో పాటు బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్లతోపాటు ప్రయాణికులు పారిశుధ్య కార్మికులను డిఎం వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళా కండక్టర్లకు ప్రశంసా పత్రాలు అందిచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్టాండ్‌లో మహిళా ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విధులు నిర్వహించే మహిళలకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే దేశం బాగుపడుతుందన్నారు.

**హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో...**

పట్టణంలోని మార్కెట్‌యార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వైస్‌ఛైర్మెన్ బంక చందు, పాలకవర్గం మార్కెట్ యార్డులో పని చేసే మహిళలతో పాటు మహిళా రైతులను శాలువాలతో సత్కరించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలి**

**హుస్నాబాద్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఛైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద ఎంఎంబి ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్‌పర్సన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డితో కలసి హుస్నాబాద్ పట్టణానికి చెందిన పలువురు మహిళలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్లు పెరుక భాగ్యరెడ్డి, నాయకులు బొల్లి శ్రీనివాస్, ఎఎండి సభ్యులు సంపత్, సుధాకర్ ఉన్నారు.

**సిద్దిపేటలో...**

**సిద్దిపేట రూరల్, మార్చి 8, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు, కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దం లక్ష్మి, తప్పుట శంకర్, వాహబ్, అజ్మత్, మంద వనజ, సంతోష, మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, కవిత, శారద, రజిని, సన తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవాణి స్కూల్‌లో...**

జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాలు ఉపన్యాసాలతో, మహిళ హక్కులను తెలిపారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, మెమోంటోలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సిఐ శ్రీను ఆధ్వర్యంలో...**

**సిద్దిపేట రూరల్, మార్చి 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట రూరల్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి, ఎఎస్ఐ పరమేశ్వరీ, మహిళ సిబ్బంది తార, మమతలను రూరల్ సీఐ శ్రీను శాలువాలతో ఘనంగా సత్కారించారు. అనంతరం చిరు కానుకలు అందించి స్వీట్లు పంపిణీ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాల్‌పేట ఎస్ఐ ఆసిఫ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**42వ వార్డులో...**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 42వ వార్డులో శనివారం కౌన్సిలర్ కాటం శోభ రఘురామ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 42వ వార్డులో అంగన్‌వాడీ టీచర్స్ పుష్ప, కళ్యాణీ, ఎఎన్ఎం లక్ష్మి, అశా కార్యకర్త అనురాధ, ఆర్‌పిలు కృష్ణవేణి, మమతలతో పాటు వార్డులోని 96 యేండ్ల వృద్ధ మహిళ ఇల్లందుల వర్ధనమ్మను శాలువాలతో ఘనంగా సత్కారించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మహిళలు పాల్గొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి



మహిళ కార్మికులను సన్మానిస్తున్న అత్తు



హుస్నాబాద్‌లో మహిళా కండక్టర్లను సత్కరిస్తున్న డిఎం



మహిళలను సత్కరిస్తున్న మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ రజితవెంకన్న



మహిళలను సన్మానిస్తున్న పూజల హరికృష్ణ



మహిళా పోలీసు ఉద్యోగులను సన్మానిస్తున్న సీఐ శ్రీను


ఆచార్య డిగ్రీ కళాశాలలో మహిళలను సన్మానించిన దృశ్యం

## ఆచార్యలో ఘనంగా మహిళా దినోత్సవం

**జహీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సిహెచ్ హరికుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను కళాశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, జి.రేణుకరెడ్డి, ఎన్ఎస్‌యుఐ ప్రోగ్రాం అధికారులు నందుగౌడ్, దత్తు, నికిత, అధ్యాపకులు నర్సింలు, రమేష్, నవీన, లావణ్య, ఇస్రత్‌సుల్తానా, సలమా కీర్తి, నికిత, శ్రావిక, శిరీష, పాల్గొన్నారు.

**కేతకి ఆలయంలో...**

**ఝరాసంగం, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళలను ఈఓ శివరుద్రప్ప ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంతరావు పాటిల్ రూ. 3వేల విలువగల బహుమతులను అందచేశారు. కార్య క్రమంలో లింగబలజ సంఘం జిల్లా అధ్యక్షులు పృథ్విరాజ్, లింగాయత్ సమజ్ నాయకులు, మేదపల్లి మాజీసర్పంచ్, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**జోగిపేటలో...**


జోగిపేట మున్సిపాలిటీలో మహిళాఅధికారులను సన్మానిస్తున్న దృశ్యం

**జోగిపేట, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని అందోలు–జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కార్యాలయంలో పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీధర్, ఆర్.ఐ.నారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో...**

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బందిని, అలాగే జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్లను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శులు ప్రేమ్‌కుమార్, ఎం.మనోహర్, కార్యవర్గ సభ్యులు శంకరప్ప, రాధాక్రిష్ణగౌడ్, వెంకటేశం, టి.రాజయ్య, కె.సదాశివగౌడ్, వరేశం, నవీన్‌కుమార్‌గౌడ్, లింగమయ్య, పాండురంగం, యాదగిరి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సిఐటియు ఆధ్వర్యంలో...**

సిఐటియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు మహిళలను సన్మానించారు. జోగిపేటలోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండలశాఖ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ ఇకముందైనా మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా పకడ్బందీ చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**


దామరగిద్దలో మహిళా దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, మార్చి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామర్‌గిద్ద, కారముంగి, కరస్‌గుత్తి, ఇరాక్‌పల్లి గ్రామాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని మహిళలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సచిన్‌పాటిల్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరినాథ్ రావు, మాజీ సర్పంచ్ విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**


మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న నైబర్ హుడ్ బాధ్యులు

**రామచంద్రాపురం, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ టేనా ఉమెన్ పవర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటూ మహిళలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. మహిళాలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని, ప్రతి బాలిక విద్యను అందుకునేలా ప్రతి కుటుంబం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయలంలో...**

**జహీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురష్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను నామ స్రవంతి, రవికిరణ్ దంపతులు కట్ చేసి మహిళలను శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని నామ రవికిరణ్ సూచించారు. ప్రతి బాలిక చదువుకునేలా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు మంజుల, న్యాయవాదులు అనూష, బుజ్జమ్మ, మాజీ కౌన్సిలర్ బండి రంగమ్మ, మహిళా నాయకురాలు ఉల్లిగడ్డ పద్మజ, నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ బాధ్యులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


క్యాంప్ కార్యాలయంలో మహిళా దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం


నారాయనకేడ్‌లో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం


రామచంద్రాపురంలో...


చక్రియాల్‌లో...


బాదల్‌గావ్‌లో


బిహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో...


నారాయణఖేడ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి


తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో...


సిర్గాపూర్‌లో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నారాయణఖేడ్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ అన్నారు. శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ వర్కర్స్ (మహిళలను) కమిషనర్ శాలువాలతో సత్కరించారు. పట్టణంలోని శ్రీ సంగమేశ్వర షాపింగ్ మాల్ యజమాని శంకర్ సహకారంతో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

**రామచంద్రాపురంలో...**

**రామచంద్రాపురం, మార్చి 8, ప్రభాతవార్త:** రామచంద్రాపురంలోని నివాసంలో కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి తోటి మహిళల నోళ్లను తీపి చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా పాటలు పాడుతూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాళ్లు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**చక్రియాల్‌లో...**

**చౌటకూరు, మార్చి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రియాల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నర్సింలు, రాజశేఖర్ మహిళలను కార్యక్రమానికి ఆహ్వానించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంగారం, డీలర్ దేవదాసు, ఫీల్డ్ అసి స్టెంట్ గంగారాం, నర్సింలు, బుద్దయ్య, కృష్ణ, మైసగోని లక్ష్మణ్, నీరుడి లక్ష్మినారాయణ సత్యనారాయణ పాల్గొన్నారు.

**బాదల్‌గావ్‌లో...**

**మనూర్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బాదలగావ్‌లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రఘుబాబు, ఎంపిడిఓ హమీద్‌హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, విజయ్‌కుమార్, లింగన్న పాల్గొన్నారు.

**సిర్గాపూర్‌లో...**

**సిర్గాపూర్, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం మహిళా దినోత్సవాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామ కారోబారు శ్రీనివాస్, యువకులు నర్సగౌడ్, మాజీ వార్డు సభ్యులు రాజాగౌడ్, రమేష్, హుస్సేనీ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

**రామచంద్రాపురం, మార్చి 8, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేసి నోటిని తీపిచేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో లక్ష మంది మహిళలతో ప్రభుత్వం నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు 3 బస్సుల్లో 150 మంది మహిళలు తరలివెళ్లేలా ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ సత్యనారాయణ, ఏఈఈ మౌనిక, మేనేజర్ అఖిల్, ఆర్ వెంకటరామయ్య, మున్సిపల్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

**సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో...**

**నారాయణఖేడ్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ధర్మపత్ని పట్లోళ్ళ అనుపమరెడ్డితో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ శెట్కార్, మాజీ వైస్‌చైర్మన్ దారం శంకర్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, రమేష్‌చౌహాన్, సంగన్న, శివరాథోడ్, శ్రీకాంత్‌రెడ్డి, స్వప్న, పల్లవి, పరశురాం, వాణి సంగారెడ్డి, మహిళలు జ్యోతి, అంగన్‌వాడి సిబ్బంది, ఆయా మహిళా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

**బిహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో...**

**రామచంద్రాపురం, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం బిహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్ హెచ్‌ఐజీ కాలనీలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హాజరై కేక్‌ను కట్‌చేసి మహిళల నోళ్లను తీపి చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు దాక్షాయిని, కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.


మంతూర్‌లో మల్లికార్జునస్వామికి బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

## మంతూర్‌లో నేత్రపర్వంగా బోనాల ఊరేగింపు

**పుల్‌కల్, మార్చి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో శ్రీమల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 4న ప్రారంభమైన ఉత్సవాలు ఈ నెల 11వ తారీఖు వరకు కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన శనివారం గ్రామంలో స్వామి వారికి మహిళలు బోనాలను ఊరేగింపు స్వామి వారి ఆలయానికి చేరుకుని సమర్పించారు. ఈ నెల 9న ల్లన్న భ్రమరాంబ క్యాతమ్మ కళ్యాణోత్సవం, 10న నాగవెల్లి, వేషాలు, ఉన్ని గోలు, సల్లలు చేయుట, 11న కడుపలు కడుగుట కార్యక్రాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎపివో

**అల్లాదుర్గం, మార్చి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఏపిఓ పట్లోళ్ల సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపిఓ సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో రైతుల పంటపొలాల వద్ద కాలువలు తీసే పనులు నిర్వహిస్తున్నామన్నారు. వర్షాలకు వచ్చే వరద నీరుతో చేను కోతలకు గురికాకుండా వ్యవసాయ భూమి చుట్టూ కాలువలు తీయిస్తున్నామన్నారు. గ్రామంలో 2 వందల మంది కూలీలు వారం రోజులుగా పనులు చేస్తున్నారన్నారు. కూలీలు చేసే పనులను అనుసరించి కూలీ వేతనం అందచేస్తామన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 92 మందికి జరిమానా

**సిర్గాపూర్, మార్చి 8, ప్రభాతవార్త:** కొన్ని రోజులుగా మండలంలోని ఆయా కూడళ్ల వద్ద నిర్వహిస్తున్న డ్రంక్ ఆండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 92 మందికి 1లక్ష 5వేల రూపాయల జరిమాన విధిస్తూ న్యాయమూర్తి యం శ్రీధర్ తీర్పు చెప్పినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. రెండవ మారు మద్యం తాగి సేవించి వాహనాలు నడుపుతూ దిరికితే లైసెన్సు రద్దుచేస్తామని, ఇన్సురెన్స్ లేకుంటే జైలుకు పంపుతామని హెచ్చరించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అభిషేకాలు

**మర్కుక్, మార్చి 8 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలోగల శ్రీసపరివార శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య దంపతులు శ్రీ సీతారామ చంద్రస్వామిని దిర్శంచుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు చేశారు. ప్రతి సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలతో పాటు ప్రతినెల పునర్వసు నక్షత్రం రోజు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 7న ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు 10వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన చీఫ్ ఇంజనీర్

**అల్లాదుర్గం, మార్చి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడిపెద్దాపూర్‌లోని ఉపకేంద్రంలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ శాఖ రూరల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు ఉత్పన్నం కాకుండా విద్యుత్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులు చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండదన్నారు. కార్యక్రమంలో మెదక్ సూపరింటిడెంట్ ఎం శంకర్, మెదక్ డివిజన్ ఇంజనీర్ చాంద్ పాషా, మెదక్ ఏడి మోహన్‌బాబు, పానన్నపేట ఏడి ఈ శ్రీనివాస్, రేగోడ్ ఏ యాసిన్ అలీ, అల్లాదుర్గం ఇంచార్జి ఏఈ నవాజ్, అల్లాదుర్గం ఫోర్‌మెన్ రమేష్, లైన్ ఇన్స్‌పెక్టర్ తాసిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.


గడిపెద్దాపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న చీఫ్ ఇంజనీర్ బాలస్వామి

## ఉద్యోగాల పొందిన లెక్చరర్లకు సన్మానం

**జహీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** జూనియర్ లెక్చరర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన మండల పరిధిలోని మల్చెల్మాతండా, విట్టునాయక్ తండాలకు చెందిన బంజారా యువకులు డాక్టర్ తుకారామ్ రాథోడ్, శంకర్ చవ్వాణ్‌లను టీబేస్ ఆధ్వర్యంలో పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలోని బంజారా భవన్‌లో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందచేశారు. కార్యక్రమంలో టీబేస్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకా రామ్ చవ్వాణ్, ప్రధాన కార్యదర్శి హన్మంత్ పవార్, గౌరవ అధ్యక్షులు హీరురాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీరామ్‌రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవ్వాణ్, బంజారా భవన్ చైర్మన్ మోతీరామ్ రాథోడ్, సుభాష్‌రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బానోత్, హీరాలాల్ చవ్వాణ్, దేవిసింగ్ రాథోడ్, సుభాష్ రాథోడ్, జైసింగ్ చవ్వాణ్, కిషన్‌చవ్వాణ్, రామ్‌సింగ్, విశ్వనాథ్‌రాథోడ్, రాజుపవార్, గోవింద్, రమేష్‌పవార్, ఉమేష్‌చవ్వాణ్, వేణుకుమార్, బంజారానాయకులు పవార్ శ్రీనివాస్ నాయక్, జౌసింగ్‌రాథోడ్, వాఘునాయక్, కేషుడీలర్, కన్నునాయక్ పాల్గొన్నారు.

## చాట్లపల్లిలో మహిళలకు సన్మానం


చాట్లపల్లిలో మహిళలను సన్మానించిన దృశ్యం

**జగదేవ్‌పూర్, మార్చి 8 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని చాట్లపల్లి గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోటిలింగాల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో గ్రోమోర్ కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఆర్థిక సహకారంతో మహిళలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, స్వశక్తితో ఎదిగి ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. అనంతరం మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, సుధాకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కార్తిక్, శ్రీనివాసువులు, మహిళలు, మాజీ వార్డు సభ్యులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**మహాత్మా జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం**


డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిని సన్మానిస్తున్న దృశ్యం

**వర్గల్, మార్చి 8 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ప్రధాన అధ్యాపకులు గడ్డం భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగామహిళా అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోవిందరావు, ఎటిపి ఉమామహేశ్వరి, అధ్యాపకులువిద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## అహిల్యా నారి అవార్డు అందుకున్న మహిళలు

**చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త:** సానిక్ష ఫౌండేషన్ ద్వారా విద్యా,వైద్యం,ఉపాధి పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు మండల పరిధి ఖాజాపూర్ తండాకు చెందిన స్వరూప, చందాపూర్ గ్రామానికి చెందిన స్వాతి, కామారెడ్డికి చెందిన ప్రత్యుషలు అహిల్యా నారి శక్తి అవార్డుకు ఎంపికయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు భాగ్యనగరంలో అహిల్యా ఉమెన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా,,పూనమ్ నోముల్వార్ సానిక్ష ఫౌండేషన్ సభ్యులైన స్వరూప,స్వాతి, ప్రత్యుష,శాలినిలను ఘనంగా సన్మానించి, అవార్డులను అందించారు.


అహిల్యా నారి అవార్డు అందుకుంటున్న స్వరూప

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్

**నారాయణఖేడ్, మార్చి 8, ప్రభాతవార్త:** పట్టణంలోని సమీకృత వసతి గృహాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తనిఖీ చేశారు. వసతి గృహ పరిసరాలను, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కమిషనర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జగ్జీవన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంల వసతి గృహం వార్డెన్ రవి, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ధాన్యంపై అవగాహన

**పుల్‌కల్, మార్చి 8, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు శనివారం ధాన్యంపై హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ నాయకురాలు సుజాత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ధాన్యంతో జ్ఞానం పెరుగుతుందన్నారు. చిన్నతనం నుంచే ధాన్యం చేస్తే ఏకాగ్రత పెరుగుతుందన్నారు. గత 16 వారాలుగా కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ధాన్యంతో జ్ఞానం, ఏకాగ్రత, పట్టుదల పెరిగి చదువుపై దృష్టిని సారించే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు పురుషోత్తం, లావణ్య, శివకుమార్, వెంకటేశం,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాణగాపూర్‌కు భక్తుల పాదయాత్ర

**మనూర్, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రం నుంచి కర్ణాటకలోని గాణగాపూర్‌కు భక్తులు పాదయాత్రగా శనివారం బయలుదేరారు. గత సంవత్సరం ప్రారంభించిన పాదయాత్ర రెండవ సంవత్సరం సైతం పాదయాత్ర నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పాదయాత్రీకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని స్మరిస్తూ పయనమయ్యారు. జుజాల్పూర్ సంగారెడ్డి, రేజింతల శ్రీనివాస్‌రెడి, హనుమంత్, మోహన్‌రెడ్డి, రాజిరెడ్డి, మారుతి, విఠల్, సాయిలు, సంగమేశ్వర్, గణేష్‌రెడ్డి, సిద్దారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పయనమయ్యారు.

## శ్రీకాంత్‌రెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కంగ్టి, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మండే శ్రీకాంత్‌రెడ్డి కుటుంబానికి యువత, ఉద్యోగులు, గ్రామస్థులు తమవంతుగా శనివారం 55,500 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఇటీవల శ్రీకాంత్‌రెడ్డి కుమారుడు కుక్కకాటుకుగురై ఫిబ్రవరి 21న మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఆర్థిక సహాయం అందచేశారు.

## మక్టాపూర్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**నాగల్‌గిద్ద, మార్చి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్టాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం వార్సికోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఎంఈఓ మన్మధ కిషోర్ దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో విద్యను అందుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహేశ్వర్‌రావు, ఎస్ఐ సాయిలు, మనూర్ ఎంఈఓ శెట్కార్ రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబుశెట్టి, పిఆర్‌టియు మండల అధ్యక్షులు శేరికార్ రమేష్, లింగం, సంగమేశ్వర్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఆధ్యాత్మిక శోభ

**సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 8 ప్రభాతవార్త :** పట్టణంలో శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జిల్లా పరిధిలోని బర్దీపూర్ దత్తపీఠం పీఠాధిపతులు శ్రీదత్తగిరి మహారాజ్ సిద్దేశ్వరానందగిరి మారాజు రథయాత్ర నిర్వహించారు సంగారెడ్డిలోని దత్తగిరి ఆశ్రమం నుండి కంది మండల పరిసరాల్లో గల ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ వరకు ఈ రథయాత్ర కొనసాగింది అనంతరం సమావేశంలో ఇటీవల మహాకుంభమేళా లో మొదటి రోజే బర్దిపూర్ సిద్దేశ్వరానందగిరి మారాజుకు అక్కడ 1008 మహామండలేశ్వర్ అని బిరుదులు ఇచ్చి సత్కరించారు. దీనిని పురస్కరించుకొని సంగారెడ్డిలో వీరశైవ జంగమ సమాజం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులందరికీ త్రివేణి సంగమం నుండి తెచ్చిన తీర్థప్రసాదాన్ని అందించారు ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మదుపతి వీరేశం, ప్రధాన కార్యదర్శి శివ కుమార్, గంగాధర్, మదుపతి మహేశ్వర్, విశ్వప్రసాద్, సోమనాథ్, శివ ప్రసాద్, చంద్రశేఖర్, విజయ భాస్కర్, బసవేశ్వర్, సురేష్, ప్రభాకర్, వైద్యనాథ్, బిక్షపతి, అల్లాడి వీరేశం, పాల్గొన్నారు.


పీఠాధిపతిని సన్మానిస్తున్న భక్తులు